

ఈ జొంపందు బలే బాగుంది గురో
కసుక్కున కొరికేయాలన్పిస్తోందా
కరెక్టు గురో

కాలేజ్ గేట్లో ంచి ఎయటికి వస్తో న్న కుసుమ గుండె దడ హెచ్చింది కాళ్లకు తొట్రుపాటు వచ్చింది

రాస్కెల్సు జొంపళ్ళు బండీ ముందు ెలబడి వాగుతున్నారు ఎళు కొంటున్న వెపం వాగుడంతా తన నుదే శించి' దర్టీ రోగ్స్

ఎట్ట మరీ బెదిరిపోతావుందిరా ప్

వలస వచ్చిన కొత్త ఎట్ట కదరా మరి

కుసుమకు ఒళ్ళంతా చీదరగ వుంది గొంగళీ



ప్రాకినట్టుగా కంపరంగా వుంది సమీపంలో ఏ రిక్షావాడూ కనబడలేదు నడక వేగం పెంచింది తన తండ్రి సాదారణ గుమాస్తా రెండు నెలల క్రితమే ఇక్కడికి ట్రాన్స్ఫరయింది ఊరి మధ్యలో ఇళ్ల కొరత! ఊరికి దూరంగా వెలసిన ఓ కాలనీలో యిల్లు దొరికింది ఓ నెలంతా అన్వేషించాక తామున్న ఎరియాకు సిటీ బస్‌లు వెళ్లవు కాలనీ నుంచి పది నిముషాలు నడిస్తేగానీ సిటీ బస్ పాయింట్ రాదు రిక్షాలో వెళ్లి రావాలంటే రోజుకు కనీసం పది రూపాయలయినా అవుతాయి ఓ 2 నెలలు ఓపిక పడితే ఊరి మధ్యలో కాలేజీకి దగ్గర్లో ఓ ఇల్లు ఖాళీ అవుతుందని నాన్న ఆఫీసులోని కొల్లీగ్ చెప్పాడు రోజూ కాలేజీకి తను నడిచి రావడం వెళ్లడం వీళ్ల ఎచ్చి ఎచ్చి వేషాలకు ప్రేరేపణ అయినట్టుంది!

తన వెనుకనే వస్తున్నారు వాళ్ళు

మేడం పళ్ళు కావాలా

పలకమారినవి మేడం

విసవిసా నడిచి వెళ్తోన్న కుసుమ చటుక్కున ఆగి వెనుతిరిగి చూసింది చూడండీ మీకు అక్క చెల్లెళ్ళు లేరా ఎందుకిలా బేవార్స్‌గా వెంటపడి వాగుతున్నారు కటువుగా అడిగింది

ఉరేయ్ చిలకేం అంటోందిరా ?

కులకరమ్మంటుందేమో గురువా !

షటప్ రాస్కెల్స్ మళ్లీ ఎచ్చిగా వాగారంటే పోలీసుల్ని ఎలుస్తాను చెప్పుతీసుక్కొడతాను

దూ చీత్కరించి కదిలింది

అప్పటికే ఆమె కళ్లలో నీళ్ళు నిండిపోయినయ్ అవి ఉబికి కింద పడేలోగా ఇంటికి చేరుకోవాలని పరుగు తీసింది

అదేక్షణం ఓ ఖాళీ రిక్షా ఎదురుగా వస్తూ ఆమె పక్కన ఆగింది మారుమాట్లాడకుండా ఎక్కింది కుసుమ!

* * * * * *

చిలక చిక్కినట్టుందేరా

త్రీ డేస్ పంజరంలోనే ఉండిపోయినట్టుంది గురువా

అదా సంగతి ఇంకేదో అనుకున్నా నేను

కుసుమకు తల తీసేసినట్టయింది ఎంత అసహ్యంగా వాగుతున్నారు

కాలేజీ గేట్లో అడుగు పెడుతూ ఓ క్షణం ఆగింది

గురు శిష్యు లిద్దరూ వాగుడుని ఓ క్షణం ఆపి వింతగా చూసారు

గురూ! చెప్పు తీస్తోంది కొడుతుందంటావా ?

ఛత్ చెప్పు అనగా మనతో ఏదో చెప్పుకోవాలన్న సంకేతంరా శిష్యుడా

ఏం మేడం ఏమయ్ కరక్ట్ ?

అప్పటికే ఆ కో ఎడ్యుకేషన్ కాలేజీ స్టూడెంట్లు ఆగి ఆ దృశ్యాన్ని ఎంజాయ్ చేస్తున్నారు

ఉక్రోషం ఆపుకోలేని కుసుమ కుడి చేత్తో ఎడం కాలి చెప్పుని బలంగా విసిరింది ఆదాటున ఉన్న గురువు మూతిని తగలనే తగిలిందది

గురూ

గాండ్రించిన శిష్యుడు పరుగున వెళ్ళి కుసుమ చేతిని పట్టుకుని గట్టిగా గుంజాడు ఏమే మా గురువునే కొట్టే సాహసముందేం గురూ చెప్పు ఎం శిక్ష విదించమంటావ్ శిష్యుడు గురు భక్తితో తొందర పడిపోయాడు గురువు మూతి కంటిన మట్టిని మెల్లగా తుడుచుకున్నాడు పెదవి చిట్లి ఎస్తోన్న రక్తాన్ని కర్చీఫ్‌తో అదు కున్నాడు

చెప్పు గురూ

గురువు తలాడించి నిట్టూర్చాడు వద్దు వద్దు వచ్చేయ్

కుసుమ అర చేతిని నలిపేస్తూ కసి తీరా మీదకు రెండు సార్లు గుంజుకుని వదిలి పెట్టాడు పళ్ళు కొరుకుతూ మా గురూగారి మాట జవదాటనివాడ్ని గనక బ్రతికిపోయావ్ పో హుంకరించాడు శిష్యుడు

చలే చాన్సు వేస్టు చేయించావు గురూ శిష్యుడు గురువుగారి దగ్గర నొచ్చుకుని బాదపడిపోయాడు

కుసుమకు స్పృహ తప్పుతున్నట్టుగా అన్పించడంతో బలవంతాన నిలదొక్కుకుంది తన గుండె ఇంకా విచ్చిపోదేం ఇంతగా అవమానించిన వాళ్ళ శిరస్సుల్ని ఏ దేవుడయినా తెగి పడేట్టు చేయలేదేం చూస్తున్న జనంలోని వాళ్ళలో ఒక్కడికయినా ఓ గుండె నివ్వలేదేం ఛీ ఛీ తనింకా బ్రతికేవుందా ఏడుపును ఆపుకునేందుకు కొంగు నోట్లో కుక్కుకుని రిక్షాలో చతికిల బడింది అందాల రాశి పేరుకు తగ్గ కోమలగాత్రి కుసుమకుమారి!

గురు శిష్యు లిద్దరూ రక్తబాంధంలా కన్పిస్తోన్న హోండాపైన మరో దిక్కున దూసుకు పోయారు వాళ్ళిద్దరూ ఆ కాలేజీ స్టూడెంట్లు కారు మరో కాలేజీ వాళ్ళూ కారు !

* * * * * *

ఇన్స్‌పెక్టర్ నామీద అత్యాచారం జరపబోయిన వాళ్ళ ఇద్దరిమీద మీరు చర్య తీసుకోవాలి తన స్నేహితురాళ్ళు లెక్చరర్లు ఎలవంతం చేసిన మీదట కుసుమ పోలీసు స్టేషనుకు వెళ్ళి చెప్పుకుంది

ఇన్స్పెక్టరు కుసుమని జాలిగా చూసి అలాగే తర్లీ కాయితం రాసియ్యి అన్నాడు

కుసుమ రాసి ఇచ్చింది

రోజూ వారం నెల గడిచింది

కొది రోజులు మాయమైన వాళ్ళు మళ్ళీ వెంటపడుతున్నారు

తను మరో ఇద్దరు స్నేహితురాళ్ళతో కాలేజీకి రిక్షాలో వెళ్ళి రిక్షాలో వస్తోంది

ఇన్స్పెకర్ చర్య తీసుకున్నారా కటువుగా

# ఫాల్కే అవార్డు గ్రహీతలు

భారతదేశ చిత్ర పరిశ్రమకు మూలపురుషుడైన దాదాఫాల్కే పేరిట భారత ప్రభుత్వం సినీమారంగంలో విశిష్ట సేవలందించిన కళాస్రష్టలకు 1970 సం నుంచి ఈ అవార్డులు ఇవ్వనారంభించింది ప్రారంభంలో రు 11000-00లు నగదు ఒక శాలువా స్వర్ణకమలం ప్రశంసాపత్రం ఇచ్చేవారు నగదు తర్వాత 20 వేలకు కొన్నేళ్ళకు 40 వేలకు ప్రస్తుతం లక్ష రూపాయలకు పెంచబడింది వరుస క్రమంలో అవార్డు గ్రహీతలను పొందుపరుస్తున్నాను





1970 దేవికారాణి (నటి- నిర్మాత్రి)
1971 బి యన్ సర్కార్ (నిర్మాత)
1972 పృధ్వీరాజ్ కపూర్ (నటుడు)
1973 సులోచన (నటి)
1974 పంకజ్ మల్లిక్ (నటుడు- సంగీతకారుడు)
1975 బి యన్ రెడ్డి (నిర్మాత- దర్శకుడు)
1976 ధిరేన్ గంగూలి (నిర్మాత)
1977 కన్నన్ దేవి (నటి- నిర్మాత్రి)
1978 నితిన్ బోస్ (దర్శకుడు)
1979 ఆర్ సి బోరల్ (సంగీత దర్శకుడు)
1980 షరాబ్ మోడి (నటుడు- దర్శకుడు)
1981 పైడి జైరాజ్ (నటుడు)
1982 నౌషాద్ అలీ (సంగీత దర్శకుడు)
1983 ఎల్ వి ప్రసాద్ (నటుడు- దర్శకుడు)
1984 దుర్గాఖోటే (నటి)
1985 సత్యజిత్ రే
1986 వి శాంతారామ్ (నటుడు- దర్శకుడు)
1987 బి నాగిరెడ్డి (నిర్మాత)
1988 రాజ్ కపూర్ (నటుడు- దర్శకుడు)
1989 అశోక్‌కుమార్ (నటుడు)

సేకరణ ఆరిపాక సూరిబాబు

# ఎవరు రోగిష్టులు?

అడిగింది ఓటి' వెళ్ళి!

చూడుతల్లీ వాడు సామాన్య ఎండం కాదు వాడిమీద చర్య తీసుకుంటే నీ బ్రతుక్కీ నా ఉద్యోగానికీ ముప్పు ఆ విషయం మర్చిపో

ఒక ఇన్స్పెక్టర్‌గా మీరు మ లాంటి ఆడపిల్ల ఇచ్చే ధైర్యం ఇదేనా తెచ్చుకున్న ధైర్యంతో అడిగింది కుసుమ

ఏం చెప్పమంటావమ్మాయ్! వాడి పెదబాబు పవర్లో వున్న మినిష్టరు మరొకడు మా పెద దొరగారికి దగ్గర చుట్టం ఏం చేయమంటావ్ చెప్పు

వాళ్ళకి మీ చట్టాలు న్యాయాలు వర్తించవా

మరీ పోలీసుల మీదొచ్చిన సన్మాలు చూసి డైలాగులు చెప్పకమ్మాయ్ పదారేళ్ళ పిల్లవి నీకేం తెల్సు మ జడ! ఆళ్ళ దగ్గరుంది పవరమ్మా పవరు పవర్లో ఉన్నంతకాలం వాడి వెంట్రుక తెంపలేం అంతే అవతల నాకు పన్లున్నాయ్ జాగ్రత్తగా యింటికి వెళ్ళు!

కుసుమ కళ్ళలో నీళ్ళు నిండుకున్నాయ్! తన తండ్రి ఓ సాధారణ ఉద్యోగి! నీళ్ళు నిండుకున్న తన కళ్ళకు కన్పిస్తున్న నిజం పేదవాడి కోపం పెదవికి చేటన్నదే

కుసుమ కళ్ళు ఎరుపెక్కినయ్!

సిగ్గు అవమానం అసహాయతలతో వెను తిరిగింది!

తనకు న్యాయం జరగలేదు!

స్త్రీని శక్తిగా జగన్మాతగా పూజించే సమాజమిది! ప్రాణంలేని ఆ స్త్రీ ప్రతిమలకీ చిత్రాలకిస్తున్న గౌరవం విలువ సజీవ రూపాలకు ఇవ్వలేని సమాజమూ ఇదే! కుసుమ అంతరాల్లో ద్వేషం పగ పొరలుగా పేరుకో సాగింది

* * * * * *

ఆదివారం!

కాలనీకి కొద్ది దూరంలో వున్న తన ఫ్రెండు సుజాత ఇంటి నుంచి వస్తోంది కుసుమ ఫ్రెండు మేనకోడలు పుట్టినరోజు ఘనంగా జరిగింది వీడియో తీసారు! ఆ ఆడంబరాలన్నీ చూడనిచ్చి గానీ వదల్లేదు సుజాత!

శీతాకాలం చిరు చీకటివేళ విసవిసా నడిచి వస్తోంది కుసుమ నడుస్తూ అంతదాకా తన్నొదిలి పెట్టని సుజాత పైన విసుక్కుంటోంది

తను రోజూ కాలేజీకి రిక్షాలో వెళ్ళి రిక్షాలో వస్తోంది! ఆ రిక్షాల్ని గత పది దినాల్నుంచీ జాడ లేదు

ఊరికి చివరగా తన కాలనీ కాలనీకి ఓ వైపున మామిడితోపు! చుట్టూ తిరిగేకన్నా తోపులోంచి వెళితే మరింత దగిర వాహనాలు తప్పితే నిజానికి కాలనీ వాళ్ళంతా ఆ తోపులోనే వెళ్తారు అప్రయత్నంగా రోడ్డును వదిలి ప్రక్కకు మళ్ళింది కుసుమ కుసుమ కా క్షణాన కలిగిన జ్ఞానం తొందరగా ఇంటికి పోవాలన్నది తప్ప ఏ దారి క్షేమకరం అన్న వివేచన లేనిది మలుపు తిరగబోతున్న కుసుమ రోడ్డు పక్కన ఓ కరెంటు స్తంభానికున్న సపోర్టింగ్ తీగను తన్నుకుని దభీమని కింద పడింది!

అర్రె ఎట్ట నేల కూలిందిరోయ్

కుసుమ ప్రాణాలు పైనే పోయినయ్!

ఏం పాపా దెబ్బలు తగిలాయా గురువు దగ్గర కొచ్చి చేయి అందించాడు

ఏడుపు ఉప్పెనలా తన్నుకురాగా పళ్ళ బిగువున ఆపుకుని గట్టిగా అరవబోయింది హెల్ప్ హెల్ప్

కొయ్యబారిన ఆ క్షణంలో తెరుచుకున్న నోటినుంచి ధ్వని రావడం లేదు అదే అదనుగా గుడ్డను కుక్కాడు ముందు జాగ్రత్త పరుడయిన శిష్యుడు

ఒరేయ్ చిలక్కి తగిన పంజరం అదిగో అప్పుడే వెలిగిన లైట్లలో తోపుకు కాస్త ఎడంగా ఒంటరిగా ఉన్న ఓ పాడుబడ్డ ఇంటిని చూపించాడు గురువు!

ప్లీజ్ నన్నేం చేయకండి ప్లీజ్ మీకు దండం పెడతాను కుసుమ నాలుక ఆ మాటల్ని బయటకు తోసేందుకు విశ్వప్రయత్నం చేసింది ఇద్దరూ కలిసి కుసుమని మోసుకుపోయారు క్రిందికి దింపుతూ ఆమె బుగ్గని కొరికాడు శిష్యుడు లొట్టలేస్తూ! గురువు ఇంకేదో చేసాడు

కుసుమ చేపపిల్లలా గింజుకో సాగింది చేతి వేళ్ళతో గిచ్చసాగింది గాజుల చేత్తో మొహాన్ని మొత్త సాగింది అన్నీ చేస్తూ ముక్కుతూ మూలుగుతోంది!

గురు శిష్యు లిద్దరూ వాళ్ళ అసలి రూపాని కొచ్చేసినట్టుగా ఆమెను పడదోసి విరుచుకుపడారు గురువు ముందు తన ఆధిక్యత చూపిస్తా నన్నాడు శిష్యుడు తలూపాడు తననేవో క్రూర మృగాలు మీదపడి చీలుస్తున్నట్టుగా ఎలయింది కుసుమ! ప్రతిఘటనలేక సానువుగా ఉండిపోయింది మరొక్క క్షణం గడిస్తే స్పృహ ఉండదు అంతే!

పోతున్న స్పృహ వెనక్కి వచ్చినట్టుగా ఉలిక్కి పడింది కపాలం చిట్లిన చప్పుడు! ప్రాణం బయటికొచ్చిన పెను కేక!


త్వరలో!

సుప్రసిద్ధ వర్తమాన తెలుగు హీరో ప్రశ్నోత్తరావళి!

ఎవరా హీరో?


కుసుమ స్ప్రింగులా ప్రక్కకు తొలిగింది లేచి నిలబడింది

ఏం జరిగింది ఏమిటిది ఎవరది మనిషా మృగమా దయ్యమా

ఎదురుగా ఉన్న ఆ ఆకారం అదేమీ కానట్టుగా అంది

పారిపో బేగి పారిపో ఇక్కడ్నుంచి

ఎవరు మీరు మీ రెవ కుసుమ నాలుక తడారిపోయింది తలుపుల్లేని కిటికీలోంచి వస్తోన్న కాంతిలో కన్పిస్తోన్న ఆ ఇద్దర్నీ చూస్తూనే గుండాగినంత పనయింది కాళ్ళు పరుగు తీసేందుకు సిద్ధమైనయ్ కానీ తనని కాపాడిన దెవరో తెల్సుకుని కనీసం కృతజ్ఞతయినా చెప్పకుండా పారిపోవడం అంత భయంలోనూ ఆమెకు అసాధ్యమే అయింది

ఎళ్ళు ఇక్కడేం జరగలేదు నీ కేటీ తెలీదు నువ్విక్కడకి రాలేదు ఎల్లిపో

వీళ్ళు చచ్చిపోయారా కుసుమ అడిగా ననుకుంది

ఎదవలు సస్తే సావనీ బేగెల్లిపో తల్లీ బంగార్లాంటి నీ బతుక్కి మచ్చ రాక ముందే పారిపో

కుసుమ కదల్లేకపోయింది ఆ ప్రయత్నమే అసాధ్యమయింది చీకట్లోని వ్యక్తిని భయాన్ని మించిన సానుభూతి కృతజ్ఞతలతో బొమ్మలా చూస్తూ వుండిపోయింది!

గ్రహించినట్టుందా ఆకారం

నాకేం పర్లేదమ్మా రాయితో ఈళ్ళ బుర్ర బద్దలు కొట్టి పెపంచానికి ముప్పింగా నీలాంటి ఆడ కూతురలకి ఈళ్ళ పీడ ఇరగడ సేసాను ఈళ్ళను ఖూనీ సేసినందుకు రేపొద్దున పోలీసోల్లు నా కురి ఎచ్చేసిన నా పీడా యిరగడ సేస్తా రీ పెపంచానికి కతే మిగలదింక ఎల్లు తల్లీ

కుసుమకు అర్థం కాలేదు క్రీనీడలో ఆ ఆకారం తనలాంటి ప్రాణి అని చెప్తోంది తప్ప రూపురేఖలగపడ్డం లేదు ఈమె ఎవరో తెలీదు కానీ తన పాలిట దేవతే తనని రక్షించిన దేవతే!

ఆ దేవత తొందర చేస్తున్న కొలదీ అక్కడ నిలదొక్కుకోలేక బయటకు వచ్చింది కుసుమ

జాగర్త తల్లీ

బయటగా వినబడ్డ మాటకు చప్పున వెనుతిరిగింది కుసుమ

మై గాడ్ లెప్పర్ అప్రయత్నంగా ఆమె నోటినుంచి ఆ మాట వెలువడింది కానీ అంతకుముందే చిరు చీకట్లోనికి తప్పుకుంది ఆ ఆకారం

నిజానికి ఎవరు రోగిష్టులు— ఆ కుష్టు అమ్మాయా? లేక సమాజానికి జాడ్యంగా దాపురించిన వాళ్ళా?